


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 27-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 168 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గ్రీవెన్స్‌ల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పరిశీలన సమీక్ష చేయాలి

### నూతన స్పందన పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మరింత ఆధునీకరించిన నూతన స్పందన పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. " పౌరుడు వినతిపత్రం ఇచ్చాక అది పరిష్కారం అయ్యే తీరును నేరుగా అధికారులు, ఉన్నతాధికారులు ట్రాక్ చేయాలి. ఈ ట్రాకింగ్ మెకానిజం చాలా పటిష్టంగా ఉండాలి. పౌరుల నుంచి గ్రీవెన్స్‌లను పరిష్కరించకుండా పక్కనపడేసే పరిస్థితి ఉండకూడదు. నేరుగా సీఎం కార్యాలయ అధికారులు కూడా గ్రీవెన్స్‌ల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పరిశీలన, సమీక్ష చేయాలి. గ్రీవెన్స్‌ను తిరస్కరిస్తున్నప్పుడు ఎందుకు తిరస్కరిస్తున్నారో కచ్చితంగా చెప్పగలగాలి. అలాగే పౌరుడి నుంచి వచ్చిన గ్రీవెన్స్ పరిష్కారానికి అర్హమైనదిగా గుర్తించిన తర్వాత తప్పకుండా దాన్ని పరిష్కరించాలి. నిర్ణీత సమయంలోగా గ్రీవెన్స్ పరిష్కారం కాకపోతే అది ఏ స్థాయిలో నిలిచిపోయింది అన్నది తెలియాలి. సంబంధిత సిబ్బంది, అధికారికి అలర్ట్ వెళ్లాలి. స్పందన వినతుల పరిష్కారమనేది కలెక్టర్ల పనితీరుకు ప్రమాణంగా భావిస్తాం" అని అన్నారు.

**పటిష్టంగా నవరత్నాల అమలు**

నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని తెలిసిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి. అయినప్పటికీ ఎవరైనా మిగిలిపోయిన పక్షంలో పథకం అమలు చేసిన తేదీ నుంచి నెలరోజుల పాటు వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలి. తర్వాత నెలలో వెరిఫికేషన్ చేయాలి. వాటిని వెంటనే పరిష్కరించి.. మూడో నెలలో వారికి నిధులు విడుదల చేయాలి. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్టు అవుతుంది.

**అర్హు లందరికీ ఇళ్ల పట్టా**

దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలి. కచ్చితంగా 90 రోజుల్లో ఇంటి పట్టా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదే. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నది ప్రభుత్వ కృతనిశ్చయం

కాగా, పాత స్పందన పోర్టల్‌లో 2677 సబ్జెక్టులు, 27,919 సబ్ సబ్జెక్టులు ఉండేవి. అప్‌డేషన్ చేసిన పోర్టల్‌లో 858 సబ్జెక్టులు,

తరువాయి 2లో..



## బంగ్లాదేశ్‌లో టీనేజ్ స్మృతులు గుర్తుచేసుకున్న ప్రధాని



ఢాకా: బంగ్లాదేశ్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంగ్లాదేశ్‌తో ఉన్న అనుబంధం గుర్తుచేసుకుంటున్నారు. ఈక్రమంలో తాను మొట్టమొదటిసారి పోరాటం చేసింది బంగ్లాదేశం కోసమేనని.. అది కూడా టీనేజ్‌లో ఉన్నప్పుడు అని మోదీ గుర్తు చేసుకున్నారు. కరోనా వైరస్ ప్రబలిన అనంతరం తొలిసారి మోదీ విదేశీ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని మోదీ నెమరువేసుకున్నారు. బంగ్లా పర్యటనలో శుక్రవారం ప్రధాని బిజీబిజీగా గడిపారు.

బంగ్లాదేశ్ 50 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢాకాలోని జాతీయ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనాతో కలిసి నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ప్రయాణం ప్రారంభమయ్యిందే బంగ్లాదేశ్ స్వాతంత్రం కోసం. నా మిత్రులతో కలిసి నేను 20 ఏళ్ల వయసులో భారత్‌లో సత్యాగ్రహ దీక్ష చేశా. ఆ పోరాటం సందర్భంగా నేను జైలుకు కూడా వెళ్లా' అని మోదీ తన రాజకీయ జీవిత అరంగేట్రాన్ని గుర్తుచేసుకున్నారు.

గొప్ప దేశం ఆవిర్భవించడానికి ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు మరువలేనివని మోదీ పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ సైనికుల గొప్పదనం.. మమకారం సరిహద్దులో ఉండే భారతీయులు ఎప్పుడు మరువలేరని తెలిపారు. 'ఇవి నా జీవితంలో మరచిపోలేని రోజులని, ఇంతటి గొప్ప కార్యక్రమంలో నేను భాగస్వామి కావడం నా అదృష్టంగా భావిస్తున్నా' అని నరేంద్ర మోదీ చెప్పారు. అంతకుముందు బంగ్లాదేశ్‌లోని భారతీయులను మోదీ కలుసుకున్నారు. వారితో ముచ్చటించి వారితో ఫొటోలు దిగారు. రేపు కూడా బంగ్లా పర్యటనలో మోదీ బిజీబిజీగా ఉండనున్నారు.

## ఉగాదికి విద్యాశాఖ పోస్టుల భర్తీకి క్యాలెండర్

- ఏప్రిల్ 9న జగనన్న విద్యా దీవెన కింద ఫీజులు చెల్లింపు
- సిఎం ఆదేశాల మేరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు.
- అటానమస్ కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా చర్యలు
- విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



అమరావతి : విద్యా శాఖలో పోస్టుల భర్తీకి సంబంధించిన క్యాలెండర్ ను రానున్న ఉగాదికి క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. వచ్చే నెల 9వ తేదీన జగనన్న విద్యా దీవెన కింద ఫీజులు చెల్లిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు సచివాలయం నాలుగో బ్లాక్ లో మంత్రి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు ఉద్యోగాలు లభించేలా విద్యా బోధన చేయనున్నట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. అక్రమాలకు పాల్పడే అటానమస్ కాలేజీల తీరు మార్చుకోకుంటే తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అటానమస్ కళాశాలలు ఏపీలోనే ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

రాష్ట్రంలో మొత్తం 109 అటానమస్ కాలేజీలు పలు

తరువాయి 2లో..

## రైతులకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రుణాలు

### వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



అమరావతి : రైతులకు వ్యవసాయ రుణాలను పూర్తి స్థాయిలో అందిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కౌలు రైతులకు బ్యాంకులు సక్రమంగా రుణాలు ఇవ్వడం లేదని గుర్తించామని పేర్కొన్నారు. సున్నవడ్డీ రుణాలు, ఉచిత పంటల బీమాను రైతులకు అందిస్తున్నామని తెలిపారు.4,700 కోట్ల వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసిందని.. ప్రభుత్వానికి నష్టం వచ్చినా, రైతులకు నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2900 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు.1300 కోట్ల నాబార్డ్ రుణాన్ని తీసుకుంటున్నామని మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు.

## ఏపీలో 24 గంటల వ్యవధిలో 984 కేసులు

### బులెటిన్ విడుదల చేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కొవిడ్ బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో 40,604 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 984 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 8,96,863 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. చిత్తూరు, విశాఖ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 7,203కు చేరింది.

రాష్ట్రంలో 24 గంటల వ్యవధిలో 306 మంది బాధితులు పూర్తిగా కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,145 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,49,16,201 కరోనా నమూనాలను పరీక్షించినట్లు వెల్లడించింది.






## డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కు కాపునాడు ఆత్మీయ సత్కారం



విశాఖపట్నం : విశాఖ మహా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ను విశాఖ సిటీ కాపునాడు ఘనంగా సత్కరించింది . శుక్రవారం అయన నివాసంలో విశాఖ కాపునాడు అధ్యక్షుడు గుంటూరు వెంకట నర్సింహారావు ఆధ్వర్యంలో బృందం శ్రీధర్ ను కలిసి అభినందనలు తెలిపారు . పూలమాలలు తో ముంచెత్తి శాలువా సత్కరించి మెమోంటో ను ప్రధానం చేశారు. ఈ సందర్భముగా నరసింహమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాపులకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీధర్ మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని విశాఖను నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దెందుకు కృషి చేయాలనీ కోరారు .. కార్యక్రమంలో కాపునాడు కార్యదర్శి వంగా వెంకటప్రబాకర్ , తోట దుర్గారావు, వంగవీటి మేఘనాథ్ , బత్తుల చిరంజీవి , బాబ్జి, భాగ్యారావు, తుమ్మల త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తే.... దేశ ప్రయోజనాలకు ముప్పు



గాజువాక: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో (స్టీల్ ప్లాంట్ ఆర్చి) వద్ద 43 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార అనంతరం వీరినుద్దేశించి మాట్లాడుతూ ఈ ఉద్యమానికి సంఘీభావం గా భారత్ బంద్ జరుగుతోందని వారు అన్నారు. దీనిలో ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా మద్దతుగా నిలిచాయని వారు వివరించారు. మోదీ ప్రభుత్వం లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ రంగాన్ని అమ్మేయడానికి, డిజిన్వెస్ట్మంట్ చేయడానికి చాలా తొందర పడుతున్నారని వారు వివరించారు. ఇది ఖచ్చితంగా దేశ ప్రయోజనానికి గాని, దేశ ఆర్థిక వ్యవస్థకు గాని మంచిది కాదని వారు అన్నారు. అనేక మహారత్న, నవరత్నా కంపెనీలు అంతర్జాతీయ స్థాయిలో పోటీకి నిలదొక్కుకొని లాభాలు ఆర్జిస్తున్నాయని వారు తెలిపారు. ఇవి ఏవి పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం కార్పొరేట్ సేవలో తరించాలి అన్న విధానాలను అమలు చేస్తున్నదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు కలసి ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. దీక్షలు శిబిరాన్ని వివస్ జి హెచ్ డాక్టర్ మాటూరి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. దీనిలో విశాఖ స్టీల్ ప్లాంట్ లోని సెంట్రల్ స్టోర్స్, టౌన్ ఎడ్మిన్, వివస్ జి హెచ్ టి టి ఐ ఆగ్రోఫారెస్ట, అడ్మిన్ బిల్డింగ్ విభాగల నుంచి కార్యకర్తలు, అధికారులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.




*భారత్ బంద్ నేపథ్యంలో విశాఖ 31 వ వార్డు పరిధిలో పర్యటిస్తూ దుకాణ సముదాయాలను ముహించి బంద్ జయప్రదానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న వార్డు కార్పొరేటర్ వానపల్లి రవికుమార్. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, నాయకులు కనకరాజు, నాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.*

## 58 వ వార్డులో లబ్ధిదారులకు టిట్కో ఇళ్ల పట్టాల పంపిణీ



ములగాడ: 58వ వార్డ్ గుల్లలపాలెం సచివాలయం నందు లబ్ధిదారులకు టిట్ కో ఇళ్ల పట్టాల పంపిణీ వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య చేతులు మీదుగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, అడ్మిన్ లోవరాజు,అప్పలరాజు, చంద్రరావు, వీరేంద్ర పాల్గు న్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉగాదికి విద్యాశాఖ పోస్టుల భర్తీకి క్యాలెండర్

యూనివర్శిటీల పరిధిలో ఉన్నాయన్నారు. తమ పరిధిలోని అటానమస్ కాలేజీలకు ఆయా యూనివర్శిటీలే సిలబస్ మొదలుకుని ప్రశ్న పత్రాల రూపకల్పన, మూల్యాంకనం వంటివి చేపడతున్నాయని అన్నారు. అటానమస్ కాలేజీల్లో నాణ్యమైన విద్య అందడంలేదని గుర్తించామన్నారు. అటానమస్ స్టేటస్ అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతుండడంతో పాటు ప్రభుత్వమిచ్చే రాయితీలను పొంది కొన్ని అటానమస్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. అటానమస్ కాలేజీల విషయమై యూజీసీతో కూడా సంప్రదింపులు జరుపుతామన్నారు. విద్యారంగం ఉమ్మడి జాబితాలో ఉందని..

కేంద్రమే కాదు.. రాష్ట్రమూ చట్టాలు చేయొచ్చునని మంత్రి పేర్కొన్నారు.యూజీసీ ఆమోదం ఉంది.. తమ జోలికి ఎవరూ రావద్దంటే కుదరదని మంత్రి స్పష్టం చేశారు. కాలేజీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనే ఉన్నాయన్నారు. ఏవైనా కళాశాలలు కోర్టులకు వెళ్తామనుకుంటే భావిస్తే వెళ్లొచ్చునన్నారు.

అటానమస్ కాలేజీల్లో అకడమిక్ ఆడిట్...

డిగ్రీ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలనే ఉద్దేశ్యంతో అటానమస్ కాలేజీల్లో ఆడిట్ చేపట్టి, పరీక్ష విధానంలో సమూల మార్పులు తీసుకొస్తామని మంత్రి సురేష్ వెల్లడించారు. ఇకపై అటానమాస్ కాలేజీలు సొంతంగా ప్రశ్న పత్రాలు రూపొందించడం కుదరదని మంత్రి వెల్లడించారు. నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం వలన ఉద్యోగాలు రావడం లేదని మంత్రి సురేష్ పేర్కొన్నారు. నైపుణ్యం లేని విద్య అక్కరకు రాదనేది ప్రభుత్వ భావన అని మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు ఉన్నత విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఇక నుంచి డిగ్రీ తరగతులకూ అప్రెంటీస్ విధానం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో డిగ్రీ విద్యా విధానం పరిశీలించిన తర్వాతే ఈ మార్పులు చేపట్టామని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర యూనివర్శిటీ, ఎస్వీ యూనివర్శిటీ, ఆర్జీయూకేటీ, జేఎన్టీయూ-కాకినాడ, అనంతపురం విషయంలో అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సిఎం జగన్ ఆదేశించినట్లు మంత్రి సురేష్ వివరించారు.

వచ్చే నెల 9న జగనన్న విద్యా దీవెన...

ఏప్రిల్ 9న జగనన్న విద్యా దీవెన కింద ఫీజులు చెల్లిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ ఏడాది నుంచి తల్లుల ఖాతాల్లో జగన్న విద్యా దీవెన నగదు జమచేయనున్నట్లు వెల్లడించారు. 10లక్షల మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెనతో పేద విద్యార్థుల చదువులకు ఇబ్బంది రాదనే భరోసా కలిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే డిగ్రీ అడ్మిషన్లు 2.2 లక్షల నుంచి 2.7 లక్షల వరకు పెరిగాయని మంత్రి ఆదిమూలపు సురేష్ వివరించారు.

ఉగాదికి పోస్టుల భర్తీకి క్యాలెండర్

విద్యా శాఖలో ఈ ఏడాది భర్తీ చేయనున్న పోస్టుల భర్తీకి సంబంధించిన క్యాలెండర్ ను ఉగాది రోజున విడుదల చేయనున్నట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు క్యాలెండర్ విడుదల చేయునున్నట్లు తెలిపారు. ఒంగోలు,శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు వీలైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖను ముఖ్యమంతి ఆదేశించినట్లు మంత్రి సురేష్ వెల్లడించారు.

నోట్ : ఫోటోలు జత పరచడమైనది.

## గ్రీవెన్సుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పరిశీలన సమీక్ష చేయాలి

3758 సబ్ సబ్జెక్టులు ఉన్నాయి. దీనివల్ల చాలావరకూ సమయం ఆదా అవుతుంది. గ్రామ, వార్డు సచివాలయాలు లక్ష్యంగా కొత్త స్పందన పోర్టల్‌లో పౌరులు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. గ్రామ సచివాలయాల ద్వారా కాని, కాల్ సెంటర్ ద్వారా కాని, వెబ్ అప్లికేషన్ ద్వారా కాని, మొబైల్ యాప్ ద్వారా కాని, ప్రజా దర్బార్ల ద్వారా కాని వినతులు ఇచ్చే అవకాశం ఉంది. తీసుకున్న వినతులు అత్యంత తీవ్రమైనవి, తీవ్రమైనవి, సాధారణమైనవిగా వర్గీకరిస్తారు. తాము ఇచ్చిన వినతి లేదా, దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేందుకు మూడు ఆప్షన్స్ ఉంటాయి.

వెబ్ లింక్ ద్వారా లేదా 1902కు కాల్‌చేసి లేదా, గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. తాము చేసిన వినతి పరిష్కారం పట్ల పౌరుడు సంతృప్తి చెందకపోతే తిరిగి మళ్లీ అదే ఫిర్యాదును ఓపెన్ చేసి జిల్లాస్థాయిలో లేదా విభాగాధిపతిస్థాయిలో మళ్లీ విజ్ఞాపన చేయవచ్చు. సేవలపట్ల పౌరుడు నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటారు. వినతుల పరిష్కారంలో నాణ్యత ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో సర్వేలు థర్డ్ పార్టీ ఆడిట్‌కూడా జరుగుతుంది.

# కార్యదర్శులకు మెమోలు జారీ



శ్రీకాకుళం : పనితీరు సక్రమంగా లేని పలువురు గ్రామ కార్యదర్శులు, అసిస్టెంట్లకు మెమోలు జారీ చేస్తున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. శుక్ర వారం పొందూరు మండలం లయిదాం సచివాలయంను, సంతకవిటి మండలం కాకరాపల్లి, సిరిపురం, మందరాడ సచివాలయాలను, మండాకురిటి సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసారు. గ్రామ సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును పరిశీలించారు. పొందూరు మండలం లయిదాం కార్యదర్శి విధులకు గైర్హాజరు కావడంతో మెమో జారీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్క గ్రామ సచివాలయ ఉద్యోగి విధులు సక్రమంగా నిర్వర్తించాలని, సచివాలయంలో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రజలకు తక్షణ సేవలు అందాలని, ప్రజలు సమస్యలు పరిష్కారం కావాలని సచివాలయాలు ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొంటూ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఉద్యోగుల పనితీరు ఉండాల్సిందేనని స్పష్టం చేసారు. లయిదాం గ్రామ్ సచివాలయం ఏర్పాటు చేసినప్పటి నుండి 3 వందల సేవలు అందించడం జరిగినట్లు ఆయన గుర్తించారు. సంతకవిటి మండలం సిరిపురంలో కేవలం 91 సర్వీసులు మాత్రమే ఇప్పటి వరకు అందించడంపట్ల ప్రశ్నించారు. సచివాలయ కార్యాదర్శి పనితీరు సక్రమంగా లేదంటూ మెమో జారీ చేసారు. ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగుపరచుకోవాలని ఆయన అన్నారు.

సచివాలయాలు అందిస్తున్న సేవల పట్ల ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. దాదాపు అన్ని సేవలు గ్రామ, వార్డు సచివాలయాల నుండి మాత్రమే జరుగుతాయని ఆయన తెలిపారు. ప్రజలు సచివాలయానికి వెళితే ప్రతి పని జరిగితీరాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. సంతకవిటి మండలం కాకరాపల్లిలో 120 సేవలు అందించినట్లు గుర్తించారు. నాడు - నేడు పనుల అంచనాలు తయారు చేయడంలో ఇంజనీరింగు అసిస్టెంట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో మెమో జారీ చేసారు. నాడు - నేడు పనులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అటువంటి పనులను ప్రాధాన్యాతా క్రమంలో చేపట్టుటకు, అవసరమైన పనులు సకాలంలో పూర్తి చేయుటకు తగిన అంచనాలు తయారీలో అశ్రద్ధ చూపించరాదని పేర్కొన్నారు.


మందరాడలో మహిళా రక్షణ సహాయకులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించకపోవడం పట్ల తీవ్రంగా పరిగణించిన జాయింట్ కలెక్టర్ మెమోను జారీ చేసారు. మండాకురిటిలో వెల్ఫేర్ అసిస్టెట్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలును సందర్శించకపోవడంతో మెమోను జారీ చేసారు.

# వంశధార వరప్రదాయని

### రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్



శ్రీకాకుళం, : వంశధార ప్రాజెక్టు జిల్లాకు వరప్రదాయని అని సి.రాఘవాచారి రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ అన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన శ్రీనాథ్ శుక్రవారం ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీముఖలింగంను దర్శించు కున్నారు. అనంతరం హిరమండలం వద్ద వంశధార ప్రాజెక్టు స్థితిగతులను పరిశీలించారు. శ్రీముఖలింగం క్షేత్రం వద్ద దేవదాయ శాఖ సహాయ కమీషనర్ వి.హరి సూర్యప్రకాష్ ఛైర్మన్ కు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించారు. ఆలయ అర్చకులు నారాయణ ఆలయ విశిష్టిత, ఆలయ నిర్మాణ, శిల్పశైలి, చారిత్రాత్మక అంశాలను వివరించారు. మంత్రోచ్ఛరణలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశిస్సులను అందించారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న ఛైర్మన్ శ్రీనాథ్ ఆలయ దర్శనంతో జన్మ ధన్యమైందన్నారు. ఆలయ దర్శనం ఎంతో తృప్తిని ఇచ్చిందని, స్వామి వారి ఆశిస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. హిరమండలం చేరుకున్న ఛైర్మన్ గొట్టా బ్యారేజిని సందర్శించారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న రిజర్వాయర్, వాటి పనులను పరిశీలించారు. వంశధార జిల్లాకు వరప్రధాయిని అన్నారు. త్వరగా పూర్తి కావాలని తద్వారా రెండవ పంటకు కూడా నీరు అంది జిల్లా సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. వంశధార కార్యనిర్వాహక ఇంజనీరు సుశీల్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు బ్రహ్మానందం ప్రాజెక్టు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా హిరమండలానికి చెందిన మీడియా ప్రతినిధులు ఛైర్మన్ ను కలసి వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి కార్యదర్శి ఎం.బాలగంగాధర తిలక్, తహశీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఎకరాకి నీరు అందించాలి

### -జిల్లా కలెక్టర్ జె.నివాస్ -



శ్రీకాకుళం : జిల్లాలో మే నెలాఖరు నాటికి ప్రతీ ఎకరాకి సాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డ్వామా, ఇరిగేషన్ మరియు జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న నీటిపారుదల శాఖకు చెందిన అన్ని పనులు మే నెలాఖరు నాటికి పూర్తిచేసి, ప్రతీ ఒక ఎకరానికి సాగునీటిని అందించాలని అన్నారు. గత ఏడాది మాదిరిగా సకాలంలో సాగునీరు అందక పంట వేయలేకపోయామని ఏ ఒక్క రైతు అనడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఉపకార్యనిర్వాహక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు సాగునీరు అందించాలని సూచించారు. ఈ విషయంలో ఉపకార్యనిర్వాహక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు పర్యవేక్షక ఇంజినీర్ తో కలిసి నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకుసాగలని ఆదేశించారు. సకాలంలో నీరు అందించగలిగేతే రైతులు పంటలు వేసేందుకు వీలుకలుగుతుందని, ఈ విషయాన్ని అధికారులు గుర్తెరగాలని చెప్పారు. పనులు చేసే సమయంలో ఒక పని పూర్తయిన పిదప మరో పనిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పంటలకు సరిపడా నీళ్లు ఉన్న గాని సమయానికి నీరు అందించకపోతే అంతకన్నా తప్పిదం మరొకటి ఉండదని అన్నారు. ఈ విషయాలన్నీ గుర్తుంచుకొని అధికారులు మే నెలాఖరు నాటికి రైతులకు నీరందించాలని తేల్చిచెప్పారు. అలాచేయని ఎడల ఇంతవరకు ఖర్చు చేసిన సొమ్మంత వృధ్థా అవుతుందనే భావన అధికారుల్లో ఉండాలని, కావున కాలువ పనులు ఎక్కడ అత్యవసరమో తెలుసుకొని ముందుగా ఆ పనులను పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. వంశధార కుడి కాలువ 54 కిలో మీటర్లు , ఎడమ కాలువ 105 కిలో మీటర్లకు గాను ఇప్పటివరకు రూ. 70 కోట్ల ఖర్చు చేయడం జరిగిందని, ఇంకా అదనంగా నిధులు అవరమైతే అందుకు అవసరమగు నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. మే నెలాఖరుకు కాలువ పనులు పూర్తి అయితే ఎడమ కాలువ ద్వారా 1 లక్షా 5 వేలు ఎకరాలకి, కుడికాలువ ద్వారా 80 వేలు ఎకరాలకు సాగు నీరు అందుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ జళకళ గురించి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పథకాలలో జలకళ పథకం ఒకటని చెప్పారు.

## తానంలో షటిల్ బ్యాట్మెంట్ పోటీలు ప్రారంభం ముఖ్యఅతిథిగా పిజెఅర్, కెవిఅర్



పరవాడ : పరవాడ మండలము తానం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పరదేశి మాంబ పండగ సందర్భంగా పిజెఅర్ మరియు కెవిఅర్ యువసేన అద్వర్యంలో గురువారం రాత్రి మండల స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖజిల్లా ఉత్తమ జడ్పిటిసి అవార్డు గ్రహీత మాజీ జడ్పిటిసీ సభ్యులు పైలా జగన్నాధ రావు మరియు తానం గ్రామానికి నూతనంగా 1101అత్యదికఒట్లు మెజార్టితో గెలిపోందిన కన్నూరు దేవి వెంకటరమణ హజరై వీళ్ళు చేతులు మీదగా ఈ పోటీలును ప్రారంభించారు. అనంతరము పైల జగన్నాదరావు మాట్లడుతూ క్రీడలు మానశిక ఉల్లాసంతో పాటుశారీరదృడత్వాన్ని పెంపోందించుకోవడానికి ఎంతగానో తొడ్పడుతాయనీ అయన అన్నారు.సర్పంచ్ కన్నూరుదేవి వెంకటరమణ మాట్లడుతూ తాణాం పరిదేశిమాంబ పండుగ సందర్భంగా పిజెఅర్ మరియు కెవిఅర్ యువసేన అద్వర్యంలో ఇటువంటి అటలు పోటీలు నిర్వహించడము ఎంతో అభినందించవల్సిన విషయమనీ అన్నారు. ఈ క్రీడలుకు తమవంతుసహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పైలా రామారావు , డి ఎం ఎల్ నాయుడు , తానం గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు మరియు పి జే ఆర్, కె వి ఆర్ యువసేన సభ్యులుమరియు తానం గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# మధురవాడలో బంద్ ప్రశాంతం



మధురవాడ : ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, రైతులు ఇచ్చిన భారత్ బంద్ పిలుపు లో భాగంగా మధురవాడ ప్రాంతంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. శుక్రవారం జరిగిన బంద్ లో భాగంగా వివిధ ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు నాయకులు కార్యకర్తలుతో పాటు టీడీపీ 5 మరియు 7వ వార్డుల ముఖ్య నేతలు పాల్గొని మధురవాడ ప్రాంతంలో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసనతెలిపారు అనంతరం జోనల్ జీవీఎంసీ కార్యాలయం, బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, రిజిస్టర్ ఆఫీస్ తదితర కార్యాలయాలు మూయించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడ్డారు. ఇప్పటికైనా రైతు చట్టాలను, ప్రైవేటీకరణ అంశాలపై వెన్నక్కి తగ్గాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అప్పలరాజు, పి రాజ్ కుమార్, ఏ గురుమూర్తి రెడ్డి ,ఏ భాస్కర్ రావు, సిపిఐ నాయకులు జి వెలంగినిరవు, కె మెగా రావు, వి సత్యనారాయణ, యం బంగారయ్య, ఐద్వా నాయకులు ఢీ కొండమ్మ, కే రాములమ్మ, డి తులసి, టీడీపీ 5 మరియు 7వ వార్డుల ముఖ్య నేతలు తదితరులు పాల్గున్నారు.

# దేశవ్యాప్త బందుకు మద్దతుగా..



తిరుగుతూ దుకాణాలు మూసివేయాలని మద్దుతనివ్వాలని కోరారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రవేటీకరణ చేయడం దారుణమని,ఆంధ్రుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా కేంద్రం ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది కుటుంబాలు ఉపాధిని కోల్పోతాయన్నారు. రైతులకు న్యాయం చేయాలని రైతు వ్యతిరేక బిల్లులను తక్షణమే వెనక్కు తీసుకోవాలని కోరారు.కార్మికుల జీవితాలతో ముడిపడిఉన్న కార్మిక చట్టాల ను కూడా ఉపసంహరించాలన్నారు.నాగరాజు ర్యాలీ కి వార్డ్ ప్రజలు,చిరువ్యాపారులు మద్దతు తెలిపారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాలతో ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు,మహిళలు హెూరెత్తించారు. డాబాగార్డెన్స్

విశాఖపట్నం : కార్మిక,రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త బందుకు మద్దతుగా జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు వార్డు పరిధిలో ర్యాలీ నిర్వహించారు.వార్డ్ లో అంబెడ్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి కందుల నాగరాజు నివాళులు అర్పించారు.

# ఉక్కుప్రైవేటీకరణ ను నిరసిస్తూ పాదయాత్ర



గాజువాక: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కామ్రేడ్ తోట సురేష్ గుంటూరు నుంచి పాదయాత్రగా కూర్మన్న పాలెంలో ఉక్కు దీక్షా శిబిరానికి చేరుకున్నారు. శుక్రవారం చేరుకున్న సురేష్ కు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయుకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ ఉత్తరాంధ్ర మొత్తం నా పాదయాత్రను కొనసాగిస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు ప్రైవేటీకరణ కు మొగ్గు చూపడం దారుణమని, ఇది దేశ ప్రయోజనాలకు విఘాతం అని అన్నారు. స్వాగతం పలికిన వారిలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు, యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

# చోడవరంలో భారత్ బంద్ విజయవంతం

## - బంద్ కు మద్దతుగా ర్యాలీ లు, మానవహారం



చోడవరం: - కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా శుక్రవారం చేపట్టిన భారత్ బంద్ విజయవంతమైంది. బంద్ కు మద్దతుగా పట్టణంలోని వ్యాపార, వర్తక, విద్యా సంస్థలతో పాటు బ్యాంకులు, భీమా సంస్థలు మూసివేసి బంద్ కు మద్దతు తెలిపారు.

కొత్తూరు జంక్షన్ నుంచి ప్రధాన రహదారి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి అనంతరం కొత్తూరు జంక్షన్ లో మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నాయకులు ఎస్ రుద్రి, గూనురు వరలక్ష్మి, కే వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయుడు, అయితి రెడ్డి అప్పలనాయుడు, కే తాతారావు, ఎం సత్యనారాయణ, కోన మోహన్, ఎం భాస్కర్ రావు, ఎస్ వి నాయుడు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరైన అవగాహనతో శక్తి వనరుల వినియోగం

## - గీతం వెబ్‌నార్‌లో పిసిఆర్ఎ నిపుణుల సూచన



సాగర్‌నగర్ : విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు ఉత్పత్తులతో పాటు వివిధ మార్గాల ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ శక్తిని పరిశ్రమలు, సాధారణ ప్రజలు సరైన అవగాహనతో వినియోగిస్తే జాతీయ స్థాయిలో 30 శాతం శక్తి వనరుల దుర్వినియోగాన్ని అరికట్ట వచ్చునని తద్వారా కోట్ల రూపాయలు ఆదా అవుతుందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, భారత ప్రభుత్వ పెట్రోలియం మరియు సహజవాయవు మంత్రిత్వ శాఖ శుక్రవారం నిర్వహించిన వెబ్‌నార్‌లో నిపుణులు సూచించారు. పెట్రోలియం కన్సర్వేషన్ రీసెర్చి అసోసియేషన్ (పిసిఆర్ఎ) ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ శాఖ డిప్యూటీ డైరక్టర్ పార్ధసారిధి మాట్టాడుతూ పెట్రోలియం సంబంధ ఉత్పత్తులను వినియోగించడంలో సరైన పద్ధతులు పాటిస్తే ప్రభుత్వంపై ఆర్ధిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు.

దేశంలో 50 శాతం పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం రవాణా రంగంలో జరుగుతోందని వృధాను అరికట్టగల్గితే పెద్ద ఎత్తున ఇంధనం ఆదా అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్టీసీ డ్రైవర్‌లకు తమ శిక్షణ ద్వారా పెద్దఎత్తున డీజిల్ ఆదా అయిందని ఆయన ఉదహరణహించారు. దేశంలోని పరిశ్రమలు, రిఫైనరీలలో ఎనర్జీ ఆడిట్‌ను ప్రభుత్వం తప్పనిసరిచేసిందన్నారు. పిసిఆర్ఎ నిపుణుడు డాక్టర్ కె.ఆర్.రమణ మాట్లాడుతూ ఇందనం ఆదా చేయడం వల్ల పర్యావరణ రక్షణ సాధ్యమన్నారు. ఇందన వినియోగంలో ప్రజల ఆలోచనలు మార్చగల్గితే శక్తి వనరులును సంరక్షించుకోవచ్చునన్నారు. ఇందన పొదుపుపై ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల ద్వారా దేశంలో 14 రకాల పరిశ్రమలకు ఎనర్జీఆడిట్ తప్పనిసరి చేశారని తెలిపారు. వివిధ దేశాలలో గృహాలలో శక్తి వనరుల సంరక్షణకు జీరో నెట్ ఎనర్జిబిల్డింగ్ పేరిట నూతన కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

గీతం మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ గీతంలో 1070 కిలోవాట్ల సౌరశక్తి ఉత్పాధన జరుగుతోందని అలాగే బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా సాంప్రదాయేతర విద్యుత్ వినియోగంపై దృష్టి పెట్టామన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఎనర్జీమేనేజ్‌మెంట్ ప్రొఫెసనల్స్ తరుపున ఎనర్జీఆడిటర్ హరిహర అయ్యర్ మాట్లాడుతూ వివిధ సంస్థలలో విద్యుత్, డిజిల్, పెట్రోలియం ఆడిట్ ద్వారా వృదాను అరికట్టడంపై తాము పలు సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బానుపవన్ సంధానకర్తగా వ్యవరించారు.

# 22 వ వార్డు లో శానిటరీ సిబ్బందికి పని ముట్లు అందజేసిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ 22 వార్డులో పారిశుద్ధ్య పనులకు పారలూ చీపుర్లు లేనందున సరిగా పని చేయలేకపోతున్నామని శానిటరీ సిబ్బంది విజ్ఞప్తి మేరకు 22 వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ వార్డ్ కు సంబంధించి నంతవరకు యాభ్కై బానా కర్రతో కూడుకున్న చీపుర్లు, యాభ్కై కాలువ తీసే పారలు తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి అందించారు . కార్యక్రమంలో ఇరవ్కై రెండు వ వార్డు శానిటరీ ఇన్ స్పెక్టర్ బంగార్రాజు మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలపై స్వచ్ఛందంగా పనిచేసే పీతల మూర్తియాదవ్ కార్పొరేటర్ గా గెలుపొందటం ఈ వార్డు అభివృద్ధికి నాంది అని అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంకెలపాలెం లో ప్రశాంతంగా బంద్



లంకెలపాలెం: మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ సాగు చట్టాలు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రైతు, కార్మిక సంఘాలు దేశ వ్యాప్త బంద్ లో భాగంగా లంకెలపాలెం లో బంద్ ప్రశాంతంగా సాగింది. వర్తక సంఘాలు స్వచ్ఛందంగా షాపులు మూసి వేసి బంద్ కు మద్దతు తెలిపాయి. స్థానిక జంక్షన్లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలుకార్మిక వర్గానికి నష్టదాయకంగా, కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గణేష్ శెట్టి సత్యనారాయణ, స్థానిక నాయకులు అర్జున్, కరణం వెంకట్రావు, అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు



ములగాడ: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు కు జీవీఎంసీ 58 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం అచ్చెన్నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి, పుష్పగుచ్చానిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, రాష్ట్రాన్ని పార్టీని మీ సారథ్యంలో ముందుకునడిపిస్తూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ కి పుర్వవైభవం తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# స్వర్గీయ దాడి సూర్యకుమారి కి మంత్రి ముత్తంశెట్టి నివాళులు



ములగాడ: విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు వైకాపా కార్పొరేటర్ దాడి. సూర్యకుమారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, శుక్రవారం ఆమె చిత్రపటానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు అవంతి శ్రీనివాస రావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి వెంట పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ మళ్లా విజయ ప్రసాద్, వైకాపా కార్పొరేటర్లు పీ.వీ.సురేష్ గుండపు.నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు,పార్టీ నాయకులు ఉన్నారు.

# ఏపీ వెలమ సంక్షేమ సంఘం చోడవరం అసెంబ్లీ ఇన్చార్జిగా లో ద్వారపురెడ్డి శ్రీనివాస రావు నియామకం



చోడవరం: - ఆంధ్ర ప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం చోడవరం అసెంబ్లీ ఇన్చార్జిగా చోడవరం పట్టణానికి చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాస్ రావు ను నియమించారు. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లగుడు గోవిందరావు శుక్రవారం నియామక పత్రం అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. వెలమ సంక్షేమ సంఘం అభివృద్ధి, ఐక్యత తో పాటు వసతి గృహాలు, కళ్యాణ మండపాలు నిర్మాణాలలో వెలమ కులస్తులను అందర్నీ భాగస్వామ్యం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి వెలమ సంక్షేమ సంఘం చోడవరం అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లగుడు గోవిందరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా శ్రీనివాస్ రావు అసెంబ్లీ ఇన్చార్జిగా నియామకం కావడంపట్ల స్థానిక వెలమ సోదరులు, పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# భారత్ బంద్ జయప్రదం స్టీలు ప్లాంటు ప్రైవేటు పరం చెయ్యొద్దు




సబ్బవరం:సబ్బవరంలో భారత్ బంద్ విజయవంతం అయ్యింది మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారత్ బంద్

శుక్రవారం జరిగింది బంద్ కు అన్ని రంగాల వారు వ్యాపార,వాణిద్య, బ్యాంకులు, విద్యాసంస్థలు సంపూర్ణ మద్దతు తెలిపాయి ఈ బంద్ కు రైతు సంఘం అధ్యక్షుడు గండి నాయిని బాబు,ఉప్పడా సత్యవతి ఆధ్వర్యంలో జోడుగుళ్ల నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కుయ్యబట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును ప్రయివేటుపరం చేయకూడదని వారు అన్నారుప్రయివేటు పరంగా ఉండరాదని కేంద్రం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు పెట్రోల్ డీజిల్,నూనె ధరలు ఆకాశానంటు తున్నాయన్నారు సామాన్య మానవుడు బ్రతకడం కష్టం అని అన్నారు రైతులకు వ్యవసాయ వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి,ఆశాకార్యకర్తలు,గౌరీసు,లక్ష్మీ ప్రసన్న, S. గౌరీ,దేముడమ్మ,రాజేశ్వరి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆవిష్కరణలతో నవీన ప్రపంచం

సెల్‌ఫోన్లతో సాంకేతిక విప్లవంలో దూసుకువెళ్తూ రిమోట్‌తో నడిచే కార్లను తయారుచేస్తూ అతి చిన్న శస్త్రచికిత్సలను చేసే రోబోలను సృష్టిస్తున్న మనిషి భవిష్యత్తులో మరింతగా కృత్రిమ మేధోసంపత్తి దిశగా అడుగులు వేయడం అనివార్య పరిణామమవుతుంది. అభివృద్ధి దిశలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో దేశ భవిష్యత్తును రూపొందించడంలో నేటి విద్యార్థుల పాత్ర గణనీయమైనది. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశాన్ని అగ్రగామిగా ఉంచడంలో కీలకమవుతారు. మనిషి ఆలోచనలతో తన వలెనే ఆలోచించే మిషిన్లను తయారుచేస్తున్నాడు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, విస్తరణలో కొత్త ఆవిష్కరణలు అతి ముఖ్యమైనవి. ఈ ఆవిష్కరణలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తే మరిన్ని సత్ఫలితాలు సాధించవచ్చు. అనేక రకాల పరిశోధనలు, ప్రభుత్వాలు అవకాశాలను సృష్టించడం, సరైన గుర్తింపును కల్పించడం వల్లనే కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందింది. ప్రస్తుతం మహానగరాలు, నగరాలను దాటి గ్రామీణ ప్రజలు కూడా కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం ఫలితాలను చూస్తున్నారు. ఇదిప్పుడు చిన్న, పెద్ద వ్యత్యాసం లేకుండా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్నది. హోటళ్లలో, రెస్టారెంట్లలో, ట్రాఫిక్ నియంత్రణలో, నిఘా పర్యవేక్షణలో వీటి ఉనికి నానాటికీ పెరిగిపోతున్నది. శాస్త్ర, సాంకేతికతల సహాయంతో ప్రపంచాన్నే గుప్పిట్లోకి తెచ్చిన శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ప్రస్తుతం మానవ మేధస్సుకే సవాల్ చేసే స్థాయికి ఎదుగుతున్నాయనడంలో అతిశయోక్తి లేదేమో. సృష్టికి ప్రతిసృష్టి చేస్తూ కాలాన్ని శాసిస్తూ విప్లవాత్మకమైన మార్పులకు కృత్రిమ మేధస్సు దారితీస్తున్నది.

దేశ యువతరం నూతన ఒరవడితో ఎన్నో రకాలైన నూత్న యాప్స్‌ను సృష్టిస్తున్న కాలమిది. ఈ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం దేశ యువత సాంకేతిక విజ్ఞానంలో పదును పెడుతూ దేశంలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలకు పరిష్కారమార్గాలను అన్వేషిస్తున్నది. విజయపథంలో సాగుతున్నది. సమస్యలకు నూతన పరిష్కారాలను అన్వేషించగల అసాధారణ సామర్థ్యం మన సొంతం. నూతన పోకడలకు తగ్గట్లుగా ఆలోచనాసరళికి పదును పెడుతూ అసాధ్యం అనిపించేటువంటి నిర్ణయాలను ఎలా తీసుకోవాలనేది మన చేతుల్లోనే ఉంది. ఆలోచనాసరళి మనకు సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను, సమస్యలను పరిష్కారం చేసే పద్ధతులను సూచిస్తుంది.

కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సూక్ష్మ, స్థూల, మధ్యతరగతి పరిశ్రమ వర్గాలకు ఆత్మ నిర్భర్ భారత్ విశ్వాసాన్ని కల్పిస్తుంది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అందిస్తున్న రుణాలు మైక్రో, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తాయి. ఇలాంటి ప్రోత్సాహకాలతో మరిన్ని పరిశ్రమలు మరింతగా వెలుగులో కి రావడానికి అవకాశం ఉంటుంది. పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

సమాజ ప్రయోజనాల కోసం సృజనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఎంతగానో దోహదపడతాయి. పేటెంట్ హోల్డర్ అనుమతి లేకుండా ఆవిష్కరణను వాణిజ్యపరంగా ఇతరులు కాపీ చేయడం కానీ, దొంగిలించడం కానీ చేయకుండా ఆవిష్కర్తకు హక్కు లభిస్తుంది. పేటెంట్ ఒక శక్తిమంతమైన వ్యాపార సాధనం. కొత్త ఉత్పత్తి లేదా ప్రక్రియపై ప్రత్యేకతను పొందటానికి, బలమైన మార్కెట్ స్థితిని అభివృద్ధి చేయడానికి, లైసెన్సింగ్ ద్వారా అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఆవిష్కర్తలను అనుమతిస్తుంది.



గ్రేటర్ విశాఖ 54 వ వార్డు లో భారత్ బంద్ కు టిడిపి మద్దతుగా ఓల్డ్ ఐటిఐ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద 54 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కార్తిక్ కుట్ట ఆధ్వర్యంలో భారత్ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, పీవీ రమణ, శ్రీను, రాము, చిన్న మరియు టీడీపీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు బుత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు నివాసం వద్ద ఎ.పి.టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలోఅచ్చెన్నాయుడు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కమిటీలు వేసి బలోపేతం చేయాలని, విద్యార్థులు యువత ఎక్కడ సమస్యలు ఎదుర్కొన్న అక్కడ టీఎన్ఎస్ఎఫ్ ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విద్యార్థుల సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ మరింత పోరాటం చేసి విద్యార్థులకు దగ్గరగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏపీ టిఎన్ఎస్ఎఫ్ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జెఏసి రాష్ట్ర చైర్మన్ ఆరేటి మహేష్, విశాఖ పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సాకెల రత్నకాంత్ , జోష్ ,డాక్టర్ కుమార్ ,పీతల అవినీష్,వినయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేడిపేటలో బంద్ పాక్షికం



గొలుగొండ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న భారత్ బంద్‌లో భాగంగా గొలుగొండ మండలం కృష్ణదేవిపేట జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ బంద్‌లో భాగంగా బ్యాంకులు, విద్యాసంస్థలు, వ్యాపారస్తులు, కార్మికులు స్వచ్ఛందంగా భారత్ బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది ఈ బంద్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎల్.వి.రమణ, మాజీ ఎంపిపి బి.వి.రమణ, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, మేకా భాస్కర్, పి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం - ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం :చతుర్ధశి రా. 2.59<br>పుబ్బ రా. 7.03 వ.మ. 1.58ల 3.30 | శనివారం<br>27-03-2021 |
|---|---|

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందుతారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్మలను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

## సంకీర్తన

### ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠు వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

### ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్ల మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



# ఉక్కుప్రైవేటీకరణకు కేంద్రం నిర్ణయం తీసుకోవడం దారుణం



గాజువాక: గాజువాక సెంటర్ లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారత్ బంద్ ను నిర్వహించారు. గాజువాక ప్రధాన కూడలిలో బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. రైతు వ్యతిరేక వ్యవసాయక చట్టాలను రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రేవేటికరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని, 32మంది ప్రాణత్యాగల వల్ల సాధించుకున్న ఆంధ్రుల హక్కు-విశాఖ ఉక్కు ను ప్రేవేటికరణ చేయడం అంటే ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతీయడమే అని ఆవేదన వ్యక్తంచేశారు.

రైతు వ్యతిరేక వ్యవసాయక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో4నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్న ముర్కపు మోడీ ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడినట్లు ఉందన్నారు. కనీస మద్దతు ధర, వ్యవసాయ మార్కెట్ లు ఎగణామా కు కుట్ర చేస్తున్నదన్నారు.

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపినిలు కు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి , వైకాపా నాయకులు మార్డుపూడి పరదేశి, గంగులూరి రోజా రాణి, ఉరుకుటి చందు,గంట్యాడ గురుమూర్తి, మహేష్ రెడ్డి, సిరి సెట్ల వాసు, మహమ్మద్ ఇమ్రాన్, ధర్మాన శ్రీను, దొడ్డి రమణ, ములకపల్లి వెంకటేష్, పిట్ట రెడ్డి, మంత్రి మంజుల, ఉమ్మి ఈశ్వరి, ఉమా, కోమటి రామలక్ష్మి, కోమటి శ్రీనివాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# మాకవరపాలెం బంద్ పాక్షికం



మాకవరపాలెం : కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చేయడం,రైతులకు వ్యతిరేకమైన చట్టాన్ని తీసుకురావడం, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంను నిరసిస్తూ ఈరోజు కార్మిక, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, రాజకీయపార్టీలు పిలుపుమేరకు శుక్రవారం చేపట్టిన బంద్ మాకవరపాలెంలో పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచి స్వచ్ఛంధ దుకాణాలు మూసివేశారు. బంద్‌తో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలు తిరగలేదు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలుపర్తి తాతబ్బాయి పాల్గొన్నాయి.

# కొయ్యూరులో బంద్ ప్రశాంతం




కొయ్యూరు :కొయ్యూరు మండల కేంద్రంలో భారత్ బంద్ పాక్షికంగా జరిగింది. దీనిలో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, వ్యవసాయ నల్ల చట్టాలు, విద్యుత్ బిల్లు 2020ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని, ప్రజలకు ఆహార మరియు ఆర్థిక మద్దతు ఇవ్వాలని, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు పెద్ద ఎత్తున పోరాటం చేసి స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటామన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరిబాబు, సీఐటీయూ నాయకులు వై.అప్పలనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పొట్టిగా సత్యనారాయణ కొయ్యూరు మండల కార్యదర్శి దేవుడు గండేపల్లి నూకరాజు, అంగన్వాడీ నాయకులు ముత్యాలమ్మ, కళ, వెంకటలక్ష్మి, రత్నం, రాజేశ్వరి, విఎఎలు మల్లేష్, భవాని, పిట్టచలం విఎఎలు, హాస్టల్ వర్కర్స్, ఆశాలు సిపిఐ నాయకులు పి.సత్యనారాయణ. గండేపల్లి నూకరాజు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్



అనంతగిరి : మండల కేంద్రంలో సిపిఎం అఖిల పక్షం ఆధ్వర్యంలో భారత్ బంద్ జరిగింది. ఈ సందర్భంగా అనంతగిరి సిపిఎం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి దీసరి గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల హక్కులను చట్టాలను రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తు కేంద్రంలో రైతులకు సంబంధించిన మూడు కొత్త చట్టాలు తీసుకువచ్చి రైతులకు ఉన్న చట్టపరిధిలో రాయితీలను హక్కులను కాలరాస్తూ కేంద్రంలో అధాని. అంబానీ లకు అనుకూలంగా చట్టాలు చేసింది. నాలుగు నెలల పాటు పంజాబ్. హరియణా. హిమాచల్ ప్రదేశ్, రాజధాని నగరం ఢిల్లీ చుట్టూ పోరాటాలు ఆందోళనలను ఉధృతంగా సాగుతున్న ఈ పోరాటంలో ఇప్పటికే 248 రైతులు మరణించారు అయినా నరేంద్ర మోడీ పట్టించుకోవడం లేదు అది కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ పేరుతో అధాని, అంబానీ, లకు కారు చౌకగా అమ్ముతున్నారు. విశాఖపట్నం లో స్టీల్ ప్లాంట్ పోస్కో కంపెనీ కి 3 లక్షల కోట్ల విలువ గల కంపెనీ కారు చౌకగా 32 వేల కోట్లకే అమ్మడం జరిగింది. దేశంలో చెపుకొంటుపోతే రైల్వే. బిఎస్ఎన్ఎల్. ఎల్ ఐసి. విమానయాన. బ్యాంక్ లు చెప్పుకుంటూపోతే వందల సంఖ్యలో ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముకునే పనిలో ఉన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు తీర్పు చెప్పి గద్దె దించాలని ఈసందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకురు పంచాయతీ సర్పంచ్ కిల్లోమోస్య, గిరిజన సంఘం కార్యదర్శి సివేరి కొండలరావు. సిపిఎం నాయకులు గెమ్మెల. దేవన్న. జన్ని సుబ్బారావు (వార్డు మెంబరు) ఎస్. నాగులు. మల్లన్న. తెలుగు దేశం పార్టీ నాయకులు భూర్జ. లక్ష్మి. బోర్ర పంచాయతీ సర్పంచ్ జన్ని. అప్పారావు. సమర్ది. ప్రసన్న కుమార్ టి.ఆనంద్ సావేరి. వెంకటరావు జన్ని. అప్పారావు. పాంగి. లక్ష్మనరావు. రఫి దువార్ మట్టం. శ్యామ్ వైసిపి నాయకులు శెట్టి. ఆనంద్. మన్నా వీరస్వామి రాజుకుమార్ సిఐటియు నాయకులు జి.కళవతి.పి.మంజూల. ఎస్. సుమిత్ర చిలకమ్మ. కాంతమ్మ శాంతి బుదురాజు సమర్ది. నాగేశ్వరరావు. కిల్లో. దొన్ను నాయకులు పాల్గొన్నారు,

# అక్రిడిటేషన్లు, హెల్త్‌కార్డులు మంజూరు చేయండి

## ప్రెస్‌అకాడమీ చైర్మన్‌కు జర్నలిస్టు నేతల వినతి



శ్రీకాకుళం : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాల నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డిని కోరారు. ఏపిడబ్ల్యుజేఎఫ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ నేతృత్వంలో మీడియా జేఏసీ నేతలు ఎస్.జోగినాయుడు, డోల అప్పన్న, కొంక్యాన శివశంకర్ తదితరులు స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో శ్రీనాథ్‌రెడ్డిని కలిశారు. రెండేళ్ల క్రిత అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చిన్న మధ్యతరహా పత్రికలు, ప్రముఖ పత్రికలు, ఛానళ్లు బి కవరేజ్ ఇస్తున్నాయని, అన్ని వర్గాలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి అందుతున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించి పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఏపిడబ్ల్యుజేఎఫ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ వివరించారు. కోవిడ్ బారిన పడి మరణించిన జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని, కేరళ, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాలు కూడా కోవిడ్ బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థికసాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇదే తరహా సహాయం అందించాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న చిన్న మధ్యతరహా పత్రికలు ఎంప్యానల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేసి పత్రికల నిర్వహణకు సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ బారిన పడ్డ జర్నలిస్టులందరికీ రూ.25,000 ఆర్థిక సహాయం అందించాలని, కోవిడ్‌తో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని, జర్నలిస్టులకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. అక్రిడేషన్ కమిటీలో డీఎంహెచ్‌ఒ, హౌసింగ్ పి.డిలను వేసి జర్నలిస్టు సంఘాలు, సీనియర్ పాత్రికేయులను తొలగించారని, వారిని పునరుద్దరించాలని కోరారు. మీడియాను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుందని, దీనికి జర్నలిస్టు సంఘాలు సహకరించాలని పైసఅకాడమీ చైర్మన్ కోరగా సంఘాల పరంగా తమ సహకారం ఉంటుందని, అయితే ప్రక్షాళన పేరిట అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని వేణుగోపాల్ కోరారు.

జర్నలిస్టుల శిక్షణా తరగతులు గురించి మీడియా జేఏసీ కన్వీనర్ ఎస్.జోగినాయుడు ప్రస్తావించారు. తొలుత జర్నలిస్టు సంఘాల నేతలు ప్రెస్ అకాడమీ చైర్మన్, కార్యదర్శి తిలక్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఒ ఎల్.రమేష్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు క.కొండబాబు, ప్రవీణ్‌కుమార్, కొంక్యాన శివశంకర్, బాలకృష్ణ, బాలు, శ్యామ్, పృథ్వీ, విజయ్, రామారావు, అన్నెప్పు నాగేశ్వరరావు, పౌర సంఘాల ప్రతినిధులు గంజి ఎజ్రా, పి.చంద్రపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కింజరాపు అచ్చెన్నాయుడు

# 49వ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు 49వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం భీమిలి పార్టీ కార్యాలయం లో రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ కింజరాపు ఎర్రంనాయుడు తరువాత అచ్చెన్నాయుడు రాజకీయ వారసత్వాన్ని అందిపుచుకున్నారని అన్నారు.

రాజకీయ రంగప్రవేశం దగ్గరనుండి నేటివరకు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో ఎక్కడా ఓటమి చెందక టెక్కలి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అచ్చెన్నాయుడు అని గంటా నూకరాజు కొనియాడిరి.పార్టీకి కట్టుబడి నిలబడే దీటైన వ్యక్తిగా, ధైర్యంగా నిలబడిన వ్యక్తి అచ్చెన్నాయుడు అని అన్నారు. అచ్చెన్నాయుడు మరెన్నో పదవులు పొంది, ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, వాసుపల్లి వంశీ, సత్తరపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# తగరపువలస భీమిలి లో బంద్ ప్రశాంతం



భీమునిపట్నం: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానాలపై తగరపువలస, భీమునిపట్నం ప్రాంతాలలో బంద్ ప్రశాంతంగా జరిగింది. వ్యవసాయ చట్టాల రద్దు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇంధన ధరల పెంపు తదితర డిమాండ్లపై దేశవ్యాప్తంగా బంద్ ను చేస్తున్న నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, తెదేపాలు ఈ బంద్ లో పాల్గొన్నాయి. బంద్ ప్రభావంతో భీమునిపట్నం, తగరపువలస ప్రాంతాలలో బ్యాంకులు, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు, సినిమా థియేటర్లు , ప్రైవేట్ వాహనాలు, మార్కెట్, చిన్నపాటి దుకాణాలు సైతం స్వచ్ఛందంగా మూసివేసారు. దీంతో తగరపువలస ప్రాంతంలో లాక్ డౌన్ సమయంలో ఏ వాతావరణం అయితే ఉందో మరలా ఆ వాతావరణం కనిపించింది. ఈ బంద్ లో ఎన్.జి ఓ యూనియన్ నాయకులు సైతం పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అల్లు బాబూరావు సీఐటీయూ నుండి ఆర్ ఎస్ ఎన్ మూర్తి ,ఎస్ అప్పలనాయుడు, రవ్వ. నర్సింగరావు భాగం లక్ష్మి , టి.డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, 2వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి ,1వార్డ్ టి డి పి అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, గాడు. అప్పలనాయుడు , కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, సంకురుబుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గ ఇన్చార్జిగా నిమ్మకాయల భాస్కర్



భీమునిపట్నం : ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోశాధికారి సినీ శెట్టి గుప్త చేతుల మీదుగా భీమునిపట్నం నియోజకవర్గ ఇన్చార్జిగా నిమ్మకాయల భాస్కర్ ని నియమించారు.భీమునిపట్నం ఇన్చార్జి నిమ్మకాయల భాస్కర్ మాట్లాడుతూ ఇచ్చిన అవకాశాన్ని బట్టి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.భీమునిపట్నం నియోజకవర్గంలో ఆప్ పార్టీ బలోపేతానికి తన కృషి చేస్తానని ఇచ్చిన బాధ్యతను బట్టి చిత్తశుద్ధి కలిగి ఉంటానని అలాగే అవినీతి రహిత పాలన లో ఆప్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

# బస్సు ను డీకొని ఒకరి మృతి మరోకరికి తీవ్ర గాయాలు








కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం పరిధి ఎం.కే .తోట జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనం బస్సు నీ డీకొని ఒకరి మృతి చెందగా మృతి మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి సంబందించి కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ .ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి.

కంచరపాలెం , బర్మాక్యాంప్ ప్రాంతానికి చెందిన పప్పల జితేంద్ర ( 21 ) ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న ఫెర్ ఫీల్డ్ హోటల్ లో టెక్నీషన్ గా విదులు నిర్వహిస్తున్నాడు. జితేంద్ర గురువారం రాత్రి విధులు నిర్వహించి శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో విదులు ముగింకొని అతడి స్నేహితుడు జీతూ ( 23 ) ఇరువురు ద్విచక్ర వాహనంపై ఆర్ .అండ్ .బి కూడలి జాతీయ రహదారి మీదుగా తాటిచెట్లపాలెం వైపు వెళ్తున్న క్రమంలో ఎం.కే .తోట జాతీయ రహదారివద్దకి వచ్చే సరికి ఒక్క సారిగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న బస్సు కిందకి దూసుకుపొయింది.

ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న జితేంద్ర కి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా మార్గ మద్యలో మృతి చెందాడు .అతడితో వున్న మరో వ్యక్తి జీతూ కి తీవ్ర గాయాలు కావడంతో చికత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు . విశయం తెలుసుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసు లు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ఇదిలా వుండగా మృతి చెందిన యువకుడి తండ్రి నాగరాజు స్థానికంగా టైల్స్ పనులు చేస్తూ వుంటారు .తల్లి కనకరత్నం గృహిణి , సోదరి యామిని ఉన్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు రోడ్ ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# పేమ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం : వాసవి క్లబ్ విశాఖపట్నం వారు సేవా తత్పర భావంతో విశాఖపట్నం దాబాగార్డన్స్ లో గల ఇంకంతాక్స్ కార్యాల యం ప్రక్కన లక్ష్మి వీధిలో నెలకొల్పిన ప్రేమ డయాగ్నొస్టిక్ సెంటర్ ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శ్రీ తిరువీధి వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్ ఇప్పుడు విశాల ప్రాంగణంలో అధునాతన పరికరాలతో , సుశిక్షితులైన సిబ్బందితో డయాగ్నొస్టిక్ సెంటర్ ను పునఃప్రారంభం చేయడం చాలా శుభపరిణామం గా అభివర్ణించారు. సంస్థ చైర్మన్ శ్రీ కె. సత్తిరాజు మాట్లాడుతూ వసవిక్లబ్ సభ్యుల పూర్తి ఆర్థిక సహాయంతో ప్రారంభించిన డయాగ్నొస్టిక్ సెంటర్ లో విశాఖ ప్రజలకు అతి తక్కువ రుసుంతో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యదర్శి శ్రీ సి.హెచ్. వీరబాబు మాట్లాడుతూ వైద్య పరీక్షలు అధునాతన పరికరాలతో, సుశిక్షితులైన సిబ్బందితో అంతర్జాతీయ ప్రమాణాలతో చేయించి తక్కువ రుసుముతో పొందవచ్చన్నారు. ఈ సెంటర్ లో ఔట్ పేషంట్ విభాగం కూడా వుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రేమ సమాజం ఆవరణలో నిర్వహించిన ఈ సెంటర్ లో 82 వేల మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు, తదుపరి సెంటర్ ను విస్తరించాలని ఉద్దేశ్యంతో నూతన ప్రాంగణలోకి మార్చినట్లు తెలిపారు. వివిధ వైద్య పరీక్షలకు వసూలుచేసే రుసుములు ఈ విధంగా ఉంటాయన్నారు.

పిడ్ ప్రొఫైల్ 100/- బీ థైరాయిడ్ ప్రొఫైల్ 150/-బీ. యూరిక్ ఆసిడ్ 100/-బీ. డిజిటల్ %ఇ-త్ఖుం% 150/-బీ. సుగర్ లెవెల్ ఎగ్జామినేషన్ 20/-బీ. ఈ. సి. జీ.70/- కంప్లీట్ యూరిన్ ఎగ్జామనేషన్ 40/-.

ఈ కార్యక్రమంలో వైశ్యులు ప్రముఖులు శ్రీయుతులు డి.వి.ఎన్. మూర్తి, పైడా విద్యా సంస్థల అధినేత పైడ కృష్ణప్రసాద్, కంకటాల మల్లిక్, మట్టపల్లి విశ్వేశ్వరరావు, డా. వుప్పల భాస్కరరావు, కే.కే.వి. టి. రామకృష్ణ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గ్రంధి రామకృష్ణారావు, విన్నకోట రామమూర్తి మరియు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఇప్పటికైన మోడీ విధానాలు మార్చుకోవాలి

- బంద్ పాటించి కార్పోరేటీకరణ చర్యలను వ్యతిరేకించిన విశాఖప్రజలు.
- సిపిఎం, సిపిఐ రాష్ట్ర నాయకులు సిహెచ్.నరిసింగరావు,
- జెవి సత్యన్నారాయణమూర్తి హెచ్చరిక



మద్దిలపాలెం : నరేంద్రమోడీ వినాశకర విధానాలకు నిరసనగా నేడు రైతు ఇచ్చిన బంద్ విశాఖనగరంలో విజయవంతం అయ్యింది. ఇప్పటికైనా నరేంద్రమోడీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులను సిహెచ్ నరసింగరావు, సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యాన్నారా యణమూర్తిలు హెచ్చరించారు.

శుక్రవారం దేశవ్యాప్త బంద్‌ను మద్దిలపాలెం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ఉదయం ఆరు గంటల నుండే సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, సిఎఫ్‌ఐటియు, టిఎన్‌టియుసి, డివైఎఫ్‌ఐ, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్‌ఐ, ఎఐఎస్ఎఫ్, ఐద్వా, ఎఐడిఎస్ఓ, పిడిఎస్ఓ తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని వాహనాలను బంద్‌చేసారు. అనంతరం మద్దిపాలెం జంక్షన్ నుండి ఇసుకతోట మీదుగా వెంకోజీపాలెం వెళ్ళి హనుమంతువాక వెళ్ళే వాహనాలను సుమారు గంటన్నపాటు స్తంబింపజేసారు.

అత్యవసర వాహనాలు మినహా మిగిలిన వాహనాలను అడ్డగించారు. ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో వెళ్తున్న విద్యార్థులను దింపేసి వాహనాలను తిరిగివెనక్కునెట్టారు. అక్కడ నుండి షాపులు బంద్‌చేసుకొని మద్దిపాలెం జంక్షన్‌లో సుమారు గంటన్నర పాటు మానవహారం చేపట్టారు. అక్కడ నుండి రామాటాకీస్ మీదుగా ఆర్టీసి కాంప్లెక్స్ వరకు షాపులను బంద్‌చేసుకొని ర్యాలీగా వెళ్ళి అనంతరం సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ నరిసింగరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే.వి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ లాభాల్లో ఉన్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కార్పోరేట్లకు అమ్మేస్తామని బహిరంగంగా ప్రధానమంత్రితో పాటు కేంద్ర మంత్రులు నిస్సుగ్గుగా ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక్క స్టీల్‌ప్లాంటే కాకుండా మొత్తం ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్మేయడానికి సిద్ధపడిరదన్నారు. రైతులు మూడునెలల నుండి ఢల్లీలో పోరాడుతున్నా నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేయడానికి సిద్ధపడటం లేదన్నారు. యజమానులకు కార్మిక హక్కులను తాకట్టుపెట్టే విధంగా 4లేబర్‌కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. మరోవైపు ఉపాధిలేక, ఆదాయాలు కోల్పోతుంటే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై భారీగా పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశ అప్పును లక్షల కోట్లకు పెంచుకుంటూపోయిందన్నారు. నేడు ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో ప్రజలు, వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు, రవాణాసంస్థలు, చిన్నపరిశ్రముల యజమానులు పాల్గొని విజయవంతం చేసినందుకు వామపక్షపార్టీల తరుపున ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి డా?బి.గంగారావు, సిపిఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.జగన్, ఎం.సుబ్బారావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాలరమణ, రెహ్మాన్, రామ్మూర్తి, ఎఐఎఫ్‌టియు గణేష్‌పాండా, ఐఎఫ్‌టియు కొండయ్య, పాపినాయుడు, ఐద్వా నగర కార్యదర్శి డా?జి.ప్రియాంక, కె.కుమారి, డివైఎఫ్‌ఐ నగర కార్యదర్శి యుఎస్ఎన్‌రాజు, సురేష్, శ్రావణ్, షణ్ముక, ఎస్ఎఫ్‌ఐ నగర కార్యదర్శి ఎల్.జె.నాయుడు, కె.ప్రభుదాస్, ఎయు విద్యార్థి నాయకులు గౌతం, చిన్నారి, ఎఐఎస్ఎఫ్ ఫణీంద్ర, పిడిఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**సంపూర్ణంగా బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలు బంద్ :**

నేడు బంద్ సందర్భంగా సిఐటియు పబ్లిక్‌సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ కె.ఎం.కుమార్ మంగళం నాయకత్వంలో బ్యాంకు, ఇన్సూరెన్సు సంస్థలను బంద్ చేయించారు. బ్యాంకు, ఇన్సూరెన్స్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న బంద్‌ను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనపర్తి అప్పారావు, డి.బాలకృష్ణ, ఎం.ఆర్.డి.రాజు, ఎం.వి.త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా “భారత్ బంద్”

- ఉప్పెనలా ఉక్కు కార్మికుల ఆగ్రహం
- రహదారులను దిగ్బంధం చేసిన వామపక్షాలు తెదేపా వైకాపా శ్రేణులు




గాజువాక: రైతులకు నష్టపరిచే వ్యవసాయ చట్టాలకు , విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేట్ కరణకు,పెరిగిన పెట్రోల్ ధరలకు వ్యతిరేకంగా దేశమంతా భారత్ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో గాజువాక పరిధిలో ఉక్కు ప్రధాన ద్వారం కూర్మన్నపాలెం, గాజువాక ప్రధాన కూడలి వద్ద బీజేపీ మినహా పార్టీలకు అతీతంగా తెదేపా,వైకాపా,వామపక్షాలు, ఉక్కు కార్మిక సంఘాలు ఇంటక్, సీఐటీయూ ఏఐటీయూసీ వైకాపా ట్రేడ్ యూనియన్, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ తదితర యూనియన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది.

విద్యా సంస్థలను, దుకాణాలను, రవాణా వాహనాలను, ప్రభుత్వ మద్యం దుకాణాలను, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించడమైనది. ఆర్ టీ సి బస్ లు కూడా స్వచ్ఛందంగా నిలిపివేశారు. తెల్లవారుజామునే రోడ్డుమీద బైఠాయించిన వామపక్ష పార్టీలు,తెదేపా నాయకులు వాహనాలను ఆపి ధర్నా నిర్వహించారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను తగలబెట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల,యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా లక్షన్నర మందికి, వివిధ అనుబంధ సంస్థలు ద్వారా కొన్ని వేలమందికి ఉపాధిని కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి నశించాలని, వెంటనే ఈ ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని “ విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు” నినాదంతో రాజకేయ పార్టీలకతీతంగా ఉద్యమాలు చేసారని 32 మంది బలిదానం పొందారని అన్నారు. ఉక్కు ప్యాక్టరీని నిర్మించడం కోసం కొన్ని వేల ఎకరాలు భూమిని తెలుగువారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చారని అన్నారు. అలాంటిది ఆంధ్రప్రదేశ్ కే తలమానికం అయిన ఉక్కుపరిశ్రమను అమ్మేయలనుకోవడం చాలా హేయమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు వస్తున్నాయని చెప్పి అమ్మేస్తుంటే ఇక ప్రభుత్వాలు ఎందుకని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కొన్ని వేల కోట్లు అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ ని అప్పులాంధ్ర ప్రదేశ్ గా మార్చారని, ఇప్పుడు అప్పులున్నాయని ఆంధ్రప్రదేశ్ ని కూడా ప్రయివేట్ వ్యక్తులకు అమ్మేస్తారా.? వామపక్షాల ప్రతినిధులు, తెదేపా నాయకులు ప్రశ్నించారు. 2లక్షల కార్మికులు పనిచేసే ఉక్కు ప్యాక్టరీకి ముడిచరుకు సమకూర్చడం చేతకాని ప్రభుత్వం, అమ్మే హక్కు మీకు ఎవరిచ్చారని ధ్వజమెత్తారు.

ఎంతోమంది ముందుకు వచ్చి కొన్ని వేల ఎకరాలు భూమిని విరాళంగా ఇచ్చారని, ఇది ఏమైనా మీ బాబు సొత్తా అని ప్రశ్నించారు. ఇలాంటి నీచమైన చర్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఇంకా తీవ్రరూపం దాల్చుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు కార్మిక సంఘ నాయకులు మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, రామారావు, మస్తానప్ప,గంధం వెంకటరావు, బొడ్డు పైడిరాజు, మోహనరావు, సత్యనారాయణ ఉక్కు కార్మికులు, నిర్వాసితులు, స్వచ్ఛంధ సంస్థ నేతలు,తెదేపా నేతలు లేళ్ళ కోటేశ్వరరావు,సీపీఐ సీపీఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రముఖ తబలిస్టు హనోక్ కన్నుమూత



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ తబలా ఆర్టిస్టు యర్రంశెట్టి హనోక్ (64) మరణించారు. అనారోగ్యానికి గురై గత 5రోజులుగా కింగ్ జార్జి హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఇండియన్ నేవీ (ఎం.ఓ.వి) లో పనిచేశారు. రాగవి పంచి, రోషన్ లాల్, గీతాంజలి, రాగ సుధ, రాగ మాధురి తదితర ఆర్కెస్ట్రా లలో లెదర్ వాయిద్య కారుడిగా సేవలు అందించారు.

సినీ గాయకులు మాధవా పెద్ది సత్యం, పితాపురం నాగేశ్వరరావు, వి.రామకృష్ణ, మనో, పి.సుశీల, ఎస్.జానకి జిక్కి , ఎల్లార్ ఈశ్వరి, చిత్ర, శైలజ వంటి అగ్ర గాయకుల సరసన పనిచేశారు. ఎన్నో అవార్డులు, పురస్కారాలు పొందారు. మరణ తెలుసుకున్న కళా రంగ ప్రముఖులు , కళాకారులు పూల మాలలు వేసి కన్నీరు మున్నీరుగా విలపించారు.

లిఅత్యక్రియలు నేడు :లి

చిన వాల్తేర్ రెల్లి వీధికి చెందిన హనోక్ పార్థవ దేహాన్ని నేటి ఉదయం 10 గంటలకు ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గల వాల్తేర్ క్రైస్తవ స్మశానంలో అంత్యక్రియలు జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఈనెల 30 న ఔట్ సోర్సింగ్ మెడికల్ ఆఫ్తాల్మాలిక్ నియామకాలు

కంచరపాలెం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో డా వై. ఎస్. ఆర్. కంటివెలుగు కార్యక్రమము నందు ఔట్ సోర్సింగ్ విధానములో పారా మెడికల్ ఆఫ్తాల్మాలిక్ అసిస్టెంట్ నియామకాలు చేపట్టనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పి. ఎస్.సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. కమీషనర్ హెల్త్ మరియు ఫామిలీ వెల్ఫేర్, విజయవాడ వారి ఆదేశముల మేరకు విశాఖపట్నం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలో డా వై. ఎస్. ఆర్. కంటి వెలుగు కార్యక్రమము నందు ఔట్ సోర్సింగ్ విధానములో పారా మెడికల్ ఆఫ్తాల్మాలిక్ అసిస్టెంట్ నియామకాలు జరుపునున్నట్లు తెలిపారు . నియామకాలు మెరిట్ మరియు రిజర్వేషన్ విధానాన్ని అనుసరించి నిర్వహించనున్నామని వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు తమ ధరఖాస్తునకు అన్ని సర్టిఫికెట్లను జతపరచి జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల,విశాఖపట్నం వారి కార్యాలయము నందు ఈనెల 30 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న మౌఖిక పరీక్ష హజరు కావలని కోరారు .

**అర్హతలు:** ఇంటర్మీడియట్ లో బై.పి.సి లేదా ఎం. పి. సి గ్రూపు లో అర్హత,మరియు ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ డిప్లొమా ఉత్తిర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు .


# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం

అన్నవరం.....తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం .నగేష్,చిట్టెం.వాసు, కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్ధ,ప్రసాదములు అందజేశారు.




# బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

**ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**



రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.

# అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...

**ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శుభ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.

# చిన్నారుల్లో డిప్రెషన్



ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

# మహిమాన్వితం.. శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. -మహేశ్వరం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష‘ంచారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

**చరిత్రకు నిలువుటద్దం గడికోట**

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అదుతేంగా నిర్మించారు.

**మహత్యం..త్రివ ృక్షం...:**

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.


**శివగంగకు దారి ఇలా..:**

ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

**ఆలయ చరిత్ర...**

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



# విశాఖలో బంద్ సంపూర్ణం..

**- మూత పడ్డ వాణిజ్య, వర్తక సముదాయాలు... - డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు...**

**- రోడ్లన్నీ నిర్మానుష్యం... - స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినదించిన కార్మిక వర్గం..**

**- నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్...**



విశాఖపట్నం:- నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ కేంద్రంగా రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కండిస్తూ శుక్రవారం విశాఖలో తలపెట్టిన భారత్ బంద్ సంపూర్ణం అయ్యింది. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే వామపక్ష, ప్రజా సంఘాల నేతలు, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు సీపీఐ, సీపీఎం,ఏఐటీయూసీ, సిఐటియు,ఎ ఐ ఎస్ ఎఫ్, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, సిఎఫ్ఐటియు, టిఎన్‌టియుసి, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్,ఎ పి మహిళా సమాఖ్య, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఎఐడిఎస్ఓ, పిడిఎస్ఓ నాయకులు నిరసనలో పాల్గొన్నారు. మద్దిలపాలెం కూడలిలో నిరసన చేపట్టి వెంకోజిపాలెం వరకు ప్రదర్శన చేపట్టారు. కోవిద్ సమయంలో సేవలందించిన కోవిద్ వారియర్స్ కు జీతాలు చెలించాలని, ప్రభుత్వ ఆస్పత్రులల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కె జి హేచ్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి ప్రదర్శనకు సారథ్యం వహించారు. అనంతరం విశాఖ ఆర్టీసీ కూడలిలో జరిగిన ముగింపు సభలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా విశాఖలో చేపట్టిన బంద్ సంపూర్ణంగా ముగిసిందని, బంద్ జయప్రదం చేసిన విశాఖ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పరిశ్రమలను కార్పొరేటీకరణ చేయడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకొందని విమర్శించారు.

లాభాల్లో ఉన్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కార్పోరేట్లకు అమ్మేస్తామని బహిరంగంగా ప్రధానమంత్రితో పాటు కేంద్ర మంత్రులు నిస్సుగ్గుగా ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక్క స్టీల్‌ప్లాంటే కాకుండా మొత్తం ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్మేయడానికి సిద్దపడిరదన్నారు. రైతులు మూడునెలల నుండి ఢల్లీలో పోరాడుతున్నా నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేయడానికి సిద్దపడటం లేదన్నారు. యజమానులకు కార్మిక హక్కులను తాకట్టుపెట్టే విధంగా 4లేబర్‌కోడ్స్ తీసుకొచ్చిందన్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గా సభ్యులు సిహెచ్.నరిసింగరావు మాట్లాడుతూ నరేంద్రమోడీ వినాశకర విధానాలకు నిరసనగా నేడు రైతు ఇచ్చిన బంద్ విశాఖ నగరంలో విజయవంతం అయ్యింది.

ఇప్పటికైనా నరేంద్రమోడీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని హితవుపలికారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్, కార్యవర్గ సభ్యులు పి ఈశ్వరరావు, పి చంద్రశేఖర్, జి వామనమూర్తి ,సీపీఎం నగర కార్యదర్శి బి గంగారావు ,ఆర్ కె ఎస్ వి కుమార్ జగన్ కృష్ణారావు సీపీఐ ఎం ఎల్ ఎన్ డి జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మీ సీఐటీయూ ఏఐటీయూసీ ఎం జగ్గు నాయుడు పి రమణ సీపీఐ ఎం ఎల్ నాయకులు గణేష్ పాండా వామపక్ష పార్టీలు నాయకులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





విశాఖ సీతమ్మధార లోని మంత్రి అవంతి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి, క్రిడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ గోలగాని హరి వెంకట కుమారి. జివిఎంసి మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా మంత్రి అవంతిని కలసి పుష్పగుచ్ఛం అందించారు.

## దేశంలోనే జీవీఎంసీ ని అగ్రస్థానంలో నిలపాలి

**- ఎంపీ ఎం.వీ.వీ ని కలసిన మేయర్, డిప్యూటీ మేయర్**



సిరిపురం : దేశంలోనే జీవీఎంసీ ని ప్రథమ స్థానానికి తీసుకువచ్చే మీ ప్రయత్నానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని శాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ సూచించారు. శుక్రవారం విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ని జీవీఎంసీ మేయర్ గొలగాని వెంకట హరి కుమారి దంపతులు ,డిప్యూటీ మేయర్ జి .శ్రీధర్ లు లాసన్స్ బే కాలనీ లో ఉన్న ఎంపీ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. .ఈ సందర్భంగా విశాఖ ఎంపీ ఎం వి వి వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛా లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలోనే జీవీఎంసీ ని ప్రథమ స్థానానికి తీసుకువచ్చే ప్రయత్నానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ క్రమంలో వారిని ప్రత్యేకంగా అభినందించి జీవీఎంసీ ని ఓ ఉన్నత మైన మార్క్ స్థాయికి తీసుకు వెళ్లేందుకు చేస్తున్న వారి కృషి కి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

మేయర్ డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ జీవీఎంసీ అభివృద్ధికి తగు ప్రణాళికను సిద్ధం చేసి ప్రగతిపథంలో నడిపేందుకు కృషి చేస్తా మన్నారు .

## ఘనంగా ఏపీ టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే, టీడీపీ శాసనసభా పక్ష ఉపనేత, కింజరాపు అచ్చెన్నా యుడు జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం విశాఖపట్నం లోని తన నివాసంలో శ్రీకాకుళం జిల్లా నుండి టిడిపి పార్టీకి చెందిన పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభాకాంక్షలు తెలియజేసిన ఎచ్చెర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు పొందూరు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు , జిల్లా పూర్వపు అధ్యక్షులు చౌదరి బాబ్జి ,జి.సిగడాం ex ఎంపీపీ బాలబొమ్మ వెంకటేశ్వరరావు , బాతువ సర్పంచ్ ప్రతినిధి డి.ఆదినారాయణ ,విజయనగరం పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ గాలి వెంకట్ రెడ్డి , ఎచ్చెర్ల మండలం టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జగదీష్ (అబ్బు), బుడగుట్లపాలెం సర్పంచ్

అలపాలన రాంబాబు,రామారావు ,మాజీ ఎంపీటీసీ నర్సింగ్ రావు ,జి.సిగడం మండలం టిడిపి నాయకులు చందక సూర్యారావు , కులుబిల్లి రమేష్ , ముళ్ళు చందు , జడ్డు అప్పలనా యుడు , చందలనల తిరుపతిరావు , భాస్కర్ నాయుడు, కునీబిల్లి శంకర్రావు , ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ యువత పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ని మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు ట్రై చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష దంపతులు.

## హిందూత్వం మతం కాదు, భారతీయ జీవన విధానం

**- స్వాత్మానందేంద్ర సరస్వతిలి - కోరాపుట్ జిల్లాలో హిందూ ధర్మ ప్రచార యాత్ర**



అరకు : హిందుత్వం మతం కాదని, భారతీయుల జీవన విధానమని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానం దేంద్ర సరస్వతీ స్వామి అన్నారు. హైందవ ధర్మాన్ని అనుసరించడం ద్వారా మానవ జీవితం సార్థకమవు తుందని స్పష్టం చేశారు. అన్యమ తస్థుల ప్రలోభాలకు లొంగి తల్లిలాం టి హిందూ మతాన్ని వదిలిపెట్టవద్దని ఆదివాసీలకు సూచించారు. హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా స్వాత్మానందేంద్ర సరస్వతి ఆంధ్రాఒడిశా సరిహద్దుల్లోని కొరాపుట్ జిల్లా పాడువా గ్రామాన్ని సందర్శించారు. ఆదివాసీ మహిళలకు విశాఖ శ్రీ శారదాపీఠం తరపున చీరల పంపిణీ చేశారు. తరిగొండ వెంగమాంబ భజన బృందాలు స్వామీజీకి స్వాగతం పలికాయి. ఆదివాసీలు తమ సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తూ గ్రామంలోకి తీసుకువెళ్లారు. పాడువా గ్రామంలోని సీతారామ మందిరాన్ని సందర్శించిన స్వాత్మానందేంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ మతం పట్ల పాడువా గ్రామస్తులు చాటుతున్న అంకితభావాన్ని చూసి స్వాత్మానందేంద్ర స్వామి అభినందించారు. అనంతరం అరకులోయలోని కాఫీ మ్యూజియంను స్వామీజీ సందర్శించారు. విశాఖ ఏజెన్సీలోని కాఫీ పంటల ప్రత్యేకతను అడిగి తెలుసుకున్నారు.

ఆదివాసీలు వాణిజ్య పంటలను పండించి ఆదాయ వనరులను పెంచుకోవడం అభినందనీయం అన్నారు. స్వాత్మానందేంద్ర స్వామి వెంట స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీ మాధవి భర్త శివ తదితరులు ఉన్నారు.

## శిష్టకరణం కుల అభివృద్ధికి పాటుపడండి



మురళీనగర్ : రాష్ట్ర శిష్టకరణం కార్పొ రేషన్ చైర్మన్ అనూష శశిధర్ పట్నాయక్ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ని మర్యాద పూర్వకంగా వారి స్వగృహంలో కలిసారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ అనూషకి శిష్టకరణం కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, శిష్టకరణం కార్పొరేషన్ అభివృద్ధికై పనిచేస్తూ ముఖ్యమంత్రి వై ఎస్కి జగన్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు, వారిని అభినందిస్తూ సత్కరించారు. అనూష తో పాటు వారి భర్త శశిధర్ , శిష్టకరణం అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ ఎస్ ఎన్ కె మహంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com